క్లుప్తంగా

విజయ గణపతికి పంచామృతాభిషేకాలు



పూజలందుకుంటున్న విజయగణపతి

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన రామనారాయణంలో శనివారం హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవాలయ అర్చకుడు శ్రీహర్ష ఆధ్వర్యంలో విజయగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే స్నపనం, పంచామృతాభిషేకాలు, అర్చనలు చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజాధికాలు చేపట్టారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, శ్రీనివాసరాజు, ఎస్వీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

పైనాపిల్ అలంకరణలో శ్రీనివాసుడు



ప్రత్యేక అలంకరణలో శ్రీనివాసుడు

విజయనగరం టౌన్: నగరంలోని టీటీడీ ఆవరణలో కొలువైన శ్రీనివాసుడు పైనాపిల్ అలంకరణలో భక్తులకు శనివారం దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు పీవీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజాము నుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో పాటు పైనాపిల్ పండ్లతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోండి



పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాల వద్ద ధర్నా చేస్తున్న గణేష్, తదితరులు

విజయనగరం ఫోర్ట్ : సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యా సంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ (ఎన్ఎస్‌యుఐ) జిల్లా అధ్యక్షుడు సుంకరి గణేష్ డిమాండ్ చేశారు. రెండో శనివారం తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలను శనివారం ఆయన సందర్శించి, పలు కళాశాలల నుంచి విద్యార్థులను బయటకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయించిన రోజుల్లో విద్యాలయాలకు తప్పనిసరిగా సెలవులు ప్రకటించాల్సిందేనన్నారు.

సత్కారం



సత్కారం పొందుతున్న ఆర్వీ రమణ

విజయనగరం అర్బన్: భీమవరం డీఈఓగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన జిల్లాకు చెందిన ఆర్వీ రమణను శనివారం స్థానిక డీఈఓ కార్యాలయంలో సత్కరించారు. జిల్లా విద్యాశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈఓ ఎస్.ప్రేమకుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ బి.బాలభాస్కరరావు, పి.మన్మథరావు, ఎస్.సాంబశివరావు, కమల కుమారి, ఎస్ఎన్ మూర్తి, మధుసూదనరావు, ఏడీలు బి.గౌరీశంకరావు, టీవీ శ్రీనివాసరావు, సమగ్రశిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

మహాగౌరీదేవికి ప్రత్యేక పూజలు

బొండపల్లి: వారాహి నవరాత్రి ఉత్సవాలు దేవుపల్లిలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజు శనివారం అమ్మవారు భక్తులకు మహాగౌరీదేవిగా దర్శనమిచ్చారు. అర్చకులు దూసి శ్రీధర్ శర్మ భక్తులతో పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయించారు.అమ్మవారికి ఎనిమిది రకాల ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు.

ఆర్ఓ ప్లాంట్ నీరు సురక్షితమేనా..!

- నిబంధనలు పాటించకుండా విక్రయాలు
- తనిఖీలు చేయని అధికారులు
- ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు సోకే అవకాశం



విక్రయిస్తున్న వాటర్ క్యాన్లు

విజయనగరం: ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో మనకు సోకే వ్యాధుల్లో అధిక శాతం మనం తాగే నీటిద్వారానే సంక్రమిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ విషయంలో అవగాహనలేమితో కొందరు, అన్నీతెలిసి మరికొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వింత వింత వ్యాధుల బారిన పడుతున్నారు. ఇటీవల కాలంలో నియోజకవర్గంలో ఆర్ఓ ప్లాంట్లు (శుద్ధజల ప్లాంట్లు) పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అయితే నిర్వాహకులు ఎటువంటి లైసెన్స్‌లు తీసుకోకుండానే ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. తనిఖీలు చేయాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో వారి వ్యాపారం జోరుగానే సాగుతోంది. అయితే సురక్షితం కాని నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. డబ్బులిచ్చి నీరు కొనుగోలు చేసి జబ్బులు తెచ్చుకుంటున్నామా అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

లైసెన్స్‌లు తప్పనిసరి

ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసేటప్పుడు అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలింగ్ అధికారులు, కార్పొరేషన్ నుంచి తప్పనిసరిగా లైసెన్స్‌లు తీసుకోవాలి. అధికారులు కూడా స్వయంగా పరిశీలించి అన్నీ సరిగా ఉన్నాయో, లేవో చూసుకుని లైసెన్స్ మంజూరు చేయాలి. కాని ఇవేవీ జరగడం లేదు. సరైన ప్రమాణాలు పాటించకుండానే ప్లాంట్లు నిర్వహించేస్తున్నారు. అధికారులు పక్కాగా తనిఖీలు చేస్తే నిబంధనలకు విరుద్ధంగా వివిధ స్వచ్ఛంద సంస్థల ముసుగులో నిర్వహిస్తున్న చాలా ప్లాంట్ల పరిస్థితి బయటపడుతుంది.

మినరల్ నీరు అనుకుంటే పొరపాటే

ఆర్ఓ ప్లాంట్లలో అమ్మేది మినరల్ నీరని చాలామంది అపోహ పడుతుంటారు. సాధారణంగా నీళ్లలో సోడియం సల్ఫేట్, కాల్షియం కార్బొనేట్, పొటాషియం, మెగ్నీషియం సల్ఫేట్ లాంటి కొన్ని ఖనిజాలను అదనంగా కలిపితే దాన్ని మినరల్ వాటర్ అంటారు. ఈ ప్రక్రియను కేవలం కొన్ని కార్పొరేట్ కంపెనీలు మాత్రమే చేస్తాయి. వీధుల్లో ఉండే ఆర్ఓ ప్లాంట్ల నిర్వాహకులు చేయలేదు. ప్రభుత్వం సరఫరా చేసే నీరు సక్రమంగా ఉంటే ఆర్ఓ పద్ధతి అవసరం ఉండదంటారు నిపుణులు. కార్పొరేషన్ సరఫరా చేసే నీటిని కాచి చల్లార్చి వడపోసుకుని తాగడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు.

స్టీల్ ట్యాంక్‌లను వినియోగించాలి

వాస్తవానికి ఆర్ఓ ప్లాంట్‌లలో స్టీల్ ట్యాంకులనే వాడాలి. కానీ ఎవరూ నిబంధనలు పాటించడం లేదు. 15 రోజులకోసారి ట్యాంకును శుభ్రపరిచి, ఎప్పుడు శుభ్రపరిచారో ట్యాంకుపై రాయాలి. ప్లాంట్‌కు సమీపంలో మురుగు కాలువలు ఉండకూడదు. అంతేకాకుండా ఆర్ఓ ప్లాంట్ పేరిట నీటిని ప్లాస్టిక్ ట్యాంకుల్లో పట్టి వీధుల్లోకి వెళ్లి అమ్ముతున్నారు. ఆ ట్యాంకులను శుభ్రపరచడం లేదు. డబ్బాలను ఆరునెలలకు ఒకసారి మార్చి కొత్తవి వినియోగించాలి. కానీ ప్లాంట్ యజమానులు అలా చేయడం లేదు. డబ్బాలను ఏళ్ల తరబడి వినియోగిస్తున్నారు.

అధికారులు పరిశీలించాలి..

నగరంలోని అన్ని ఆర్ఓ ప్లాంట్లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా? నీటి పరీక్షలు చేస్తున్నారా? లేదా? డబ్బాలు ఎలా ఉన్నాయి? చుట్టూ పరిసరాలు ఎలా ఉన్నాయో పరిశీలించి చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

– శ్రీనివాసరావు, చిరుద్యోగి, విజయనగరం

పశుగ్రాసం సాగుపై అవగాహన



బైరెడ్డిపాలెంలో పశుగ్రాసంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి రామరాజు

భోగాపురం: పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలోని బైరెడ్డిపాలెం, నందిగాం, రావివలస, గూడెపువలస గ్రామాల్లో పశువైద్యాధికారి యు. రామరాజు ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పశుగ్రాసం సాగు, పశువులకు మేత వేయడం వల్ల కలిగే లాభాలను పశువైద్యాధికారి రామరాజు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు సొంతంగా పశుగ్రాసాన్ని సాగుచేసుకుని పశువులకు వేయడం వల్ల దాణా ఖర్చులు బాగా తగ్గుతాయన్నారు. మండలంలోని రైతు సేవాకేంద్రాల ద్వారా 460 రూపాయల విలువ చేసే జొన్న రకం గడ్డి విత్తనాలను 75 శాతం సబ్సిడీపై రూ. 115కే అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా వెయ్యి కిలోల గడ్డి విత్తనాలు పంపిణీ చేశామన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు సమీపంలో ఉన్న ఆయా రైతు సేవాకేంద్రాల్లోని పశుసంవర్ధక శాఖ సహాయకులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

విజయనగరం అర్బన్: పట్టణంలోని దాసన్నపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు బాలికలు రాష్ట్రంలోని వివిధ ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు పి.రమణమ్మ శనివారం ప్రకటనలో తెలిపారు. నూజివీడు ట్రిపుల్ ఐటీకి ముల్లు కావ్యశ్రీ, దారపురెడ్డి అలేఖ్య.. శ్రీకాకుళం క్యాంపస్‌కు షేక్ షేరున్నీషా, మొర్రి వాణి, ఈ హాసిని.. ఒంగోల్ క్యాంపస్‌కు జొన్నాడ హాసిని ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థినులను అభినందించారు.



ఎం.కావ్యశ్రీ



డి.అలేఖ్య



షేక్ షేరున్నీషా



ఈ.హాసిని



జొన్నాడ హాసిని



ఎం.మణి

వేంకటేశ్వరస్వామి అలంకరణలో జగన్నాథుడు



కోళ్లబజారులో వేంకటేశ్వరస్వామి అలంకరణలో జగన్నాథుడు



కాళ్లనాయుడు రామమందిరంలో వేంకటేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో జగన్నాథుడు

విజయనగరం టౌన్: జగన్నాథస్వామి రథయాత్ర మహోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని కోళ్లబజారులో కొలువైన జగన్నాథుడు శనివారం వేంకటేశ్వరస్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు నగేషాచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అదేవిధంగా కాళ్లనాయుడు రామమందిరంలో కొలువైన జగన్నాథుడిని అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణాచార్యులు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

తోష్నివాల్‌కు ఘన నివాళులు



తోష్నివాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వాకర్స్ సభ్యులు

విజయనగరం: వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్, సంఘ సేవకుడు జేఎల్ తోష్నివాల్ జయంతిని శ్రీ సాయికృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న వాకర్స్ నడక మైదానంలో తోష్నివాల్ చిత్రపటానికి క్లబ్ అధ్యక్షుడు తాడ్డి ఆదినారాయణ, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ గౌరవ అధ్యక్షుడు ఆరికతోట తిరుపతిరావు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో వాకర్స్ క్లబ్‌లు పెరగటానికి తోష్నివాల్ ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఐవీ ప్రసాదరావు, క్లబ్ కోశాధికారి ఆర్‌సీహెచ్ అప్పలనాయుడు, జాలీ వాకర్ కిలారి గోవింద్, క్లబ్ సభ్యులు బి.నరసింహమూర్తి, వల్లూరి శ్రీనివాసరావు, సీహెచ్ రమణ, కనపాక నాగరాజు, జి. సూర్యప్రకాశరావు, త్యాడ ప్రసాద్ పట్నాయక్, టి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

సేవానిరతికి మారుపేరుగా నిలవాలి



ఉపాధ్యాయురాలు లక్ష్మికి కంచాలు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

- వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వి. మురళీమోహనరావు

విజయనగరం : వాకర్స్ క్లబ్బులు క్రమశిక్షణ, సేవానిరతికి మారుపేరుగా నిలవాలని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వి. మురళీమోహనరావు అన్నారు. పట్టణంలోని ఉడా కాలనీలో ఉన్న సరోజిని మహిళా మండలి గ్రంథాలయం ప్రాంగణంలో శనివారం మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నడక వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని సూచించారు. ఉచిత వైద్యశిబిరాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా బడుగు, బలహీనవర్గాలకు మేలు చేసేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఈవినింగ్ వాకర్స్ క్లబ్ సభ్యులు సమకూర్చిన స్టీలు కంచాలను గంట్యాడ మండలం జగ్గాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇవ్వాలని కోరుతూ ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు లక్ష్మికి అందజేశారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు జామి అప్పలసూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఎం.ప్రదీప్‌రావు, పూర్వ గవర్నర్ కొత్తలి ఎర్నాయుడు, న్యాయవాది ఎస్ఎస్‌వీఆర్ఎం రాజు, ప్రతినిధులు చిరంజీవిరావు, గౌరీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అమరావతికి విరాళం

గజపతినగరం: జిల్లా పోలీస్ శిక్షణ అధికారి రెట్టంగి శంకరరావు తన నెల జీతాన్ని అమరావతి నిర్మాణానికి విరాళంగా ప్రకటించారు. రూ.54 వేల చెక్‌ను గజపతినగరం టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు శనివారం అందజేశారు.

ధ్రువపత్రాలు తప్పనిసరి



వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ దామోదరరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి): వాహన చోదకులు తప్పనిసరిగా వాహన ధ్రువపత్రాలతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని గరివిడి ఎస్ఐ ఎల్.దామోదరరావు అన్నా రు.గరివిడి ప్రధాన రహదారిలో మండల పరిషత్ కార్యాలయం వద్ద పోలీస్ సిబ్బందితో కలిసి శనివారం వాహన తనిఖీ లు చేశారు. వాహనాల రికార్డులు, వా హన చోదకుల డ్రైవింగ్ లైసెన్స్‌లు పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహన చోదకు లు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



విద్యార్థినులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తున్న ఆశయ రమణ

చీపురుపల్లి రూరల్: ప్రాథమిక పాఠశాలస్థాయి నుంచే పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలని ఆశయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ విద్యార్థులకు సూచించారు. ఆశయ రూరల్ సంచార గ్రంథాల యం ఆధ్వర్యంలో పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో విద్యార్థినులకు పుస్తక పఠ నంపై శనివారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకపఠనంతో విజ్ఞానం, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ఆధ్యాత్మిక, కథల పుస్తకాలు చదవడం వల్ల నైతిక విలువలు పెంపొందుతాయని, సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన, భక్తి భావం పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థినులకు పుస్తకాలు అందజేశారు. కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ తీర్మానం అభినందనీయం

విజయనగరం ఫూల్‌బాగ్ : విజయనగరం, విశాఖపట్నం రహదారి మధ్య జొన్నాడలో ఏర్పాటు చేస్తున్న టోల్‌గేట్‌ను వేరొకచోటుకు తరలించాలని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం తీర్మానించడం అభినందనీయమని లోక్‌సత్తా పార్టీ విజయనగరం జిల్లా ప్రతినిధి అల్లంశెట్టి నాగభూషణం అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తీర్మానం వెంటనే అమలయ్యేటట్లు చూడాలని తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు ధాత్రాజు రాజారావు, పీఎల్ఎన్ రాజు, బోర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు నేత్రవైద్యశిబిరం

దత్తిరాజేరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఆదివారం ఉదయం మెగా నేత్రవైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి ఆనంద్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నానికి చెందిన శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది శిబిరంలో సేవలందిస్తారని పేర్కొన్నారు. నేత్రపరీక్షలు చేసి, శస్త్రచికిత్సలు అవసరమైన వారిని ఎంపిక చేసి, వారిని ప్రత్యేక బస్సులో శంకర్ ఫౌండే షన్ కంటి ఆస్పత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్ చేసి పంపిస్తారని తెలిపారు. శిబిరానికి ఆధార్, రేషన్ కార్డులు తీసుకొని రావాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాజీనామా

బొండపల్లి: మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు తాళ్లపూడి కృష్ణ శనివా రం ఓ ప్రకటనలో తెలిపారు. రాజీనామా లేఖను ఏఓతో పాటు సబ్‌డివిజన్ ఏడీఏ, జేడీఏకు పంపించిన ట్లు పేర్కొన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందాల్సిన సేవలు, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందేలా అయిదేళ్లుగా తనవంతు కృషి చేశానని తెలిపారు. తనకు సహాయ సహకారాలు అందించిన డైరెక్టర్లతో పాటు, ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైద్యశిబిరం

లక్కవరపుకోట: శ్రీరాంపురం గ్రామ సమీపంలోని స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ కర్మాగారంలో గురుదేవా చారిటబుల్ ట్రస్టు సహకారంతో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు.ఈశిబిరాన్ని కర్మాగార హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ పి.బాలకృష్ణ ప్రారంభించారు. ఆర్థోపెడిక్ వైద్యుడు జె.వి.ఎస్.కిశోర్, జనరల్ వైద్యాధికారులు డి.సింధు, జి.సుప్రజ 92 మందికి వైద్యపరీక్షలు చేసి, అవసర మైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కర్మాగార యాజమా న్య ప్రతినిధులు కృష్ణరావు, వై.వి.రమణారావు తదితరులు పాల్గొన్నారు.

సంతాపం



సంతాపం తెలియజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే సభ్యులు

విజయనగరం అర్బన్: పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన జర్నలిస్ట్ రామ్మోహనరావు ఆకస్మిక మృతికి ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సంతాపం తెలియజేసింది. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సంఘ అత్యవసర సమావేశంలో ఈ మేరకు సభ్యులు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. సంఘ అధ్యక్షుడు అల్లు సూరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ఎస్‌వీ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఎన్ రాజు, సీనియర్ జర్నలిస్టులు ఎలిశెట్టి సురేష్, రాధాకృష్ణ, చక్రవర్తి, వైఎస్ పంతులు, బి.డేవిడ్‌రాజు, భరత్‌కుమార్, పాత్రో, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ బకాయిలు చెల్లించాలి



మాట్లాడుతున్న మండల పింఛన్‌దారుల సంఘ అధ్యక్షుడు రాజు

గంట్యాడ: ప్రభుత్వ పింఛన్‌దారులకు డీఆర్ బకాయిలను తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని గంట్యాడ మండల పింఛన్ దారుల సంఘం అధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్.రాజు డిమాండ్ చేశారు.కొఠారుబిల్లి జంక్షన్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో శనివారం నిర్వహిం చిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులను సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలన్నారు. సంఘం భవన నిర్మాణం కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలన్నారు. సంఘం మండల ప్రధానకార్యదర్శి బి.సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వై.పైడిపునాయుడు, ట్రెజరర్ చల్ల కృష్ణంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్

జామి: మండలంలోని లొట్లపల్లిలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహా రాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం గ్రామస్తులు పలువురు గ్రామంలో సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. స్థానిక టీడీపీ నాయకులు పి. స్వామినాయుడు, ఎల్.రవికుమార్, వర్రి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కడుబండి పుట్టినరోజు వేడుకలు



మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు కేక్ తినిపిస్తున్న నాయకులు

కొత్తవలస: ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలను నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అర్ధన్నపాలెం గ్రామ సమీ పంలోని క్యాంపు ఆఫీస్‌లో మాజీ ఎమ్మెల్యే కడుబండిని లక్కవరపుకోట, కొత్తవలస, ఎస్.కోట, జామి, వేపాడ, గజపతినగరం మండలాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు.వైఎస్సార్‌సీపీ ఎల్.కోట మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఆ మండల నాయకులు కడుబండిని భారీ గజమాలతో సత్కరించారు. ఎంపీపీలు గేదెల శ్రీనివాసరావు,సబ్బవరపు అరుణ, నీలంశెట్టి గోపమ్మ, దొగ్గ సత్యవంతుడు, నాయకులు వేచలపు చిన్న రామునాయుడు, గొరపల్లి శివ, పల్లా భీష్మ, జెడ్పీటీసీలు, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.